నీ శక్తి, కాలం వృధా అవుతాయి. ఎంత ఫలితం వస్తుంది అనేది నీ చేతిలో లేదు. అది ఎంతరావాలో అంతే వస్తుంది. కొంతమంది తక్కువ కష్టపడినా ఎక్కువ లాభం వస్తుంది, కొంతమందికి ఎక్కువ కష్టపడినా ఏమీ రాదు. అలాగని పనిచెయ్యటం మానకు. వచ్చేది ఏదో వస్తుంది రానిది ఏదో రాదు. నువ్వు ఆశించినంత మాత్రంచేత ఎక్కువ రాదు, ఆశించకపోతే తక్కువ రాదు. భగవంతుడి యొక్క ఆజ్ఞను బట్టి అది వస్తుంది. చాలామంది కర్మఫలితంతో లింకు పెట్టుకొంటారు, అది చాలా ప్రమాదం. మా నాన్నగారు ఇచ్చింది ఒక ఎకరమే, నేను కష్టపడి వంద ఎకరాలు సంపాదించాను అని చాలామంది గొప్పలు చెపుతూ ఉంటారు. ఈ ఆడంబరాలు చాలా ప్రమాదం, ఆడంబరం పనికిరాదు. ఆడంబరం ఉన్నవాడికి, అవినయం ఉన్నవాడికి వాడు ఎంత సాధనచేసినా వాడికి ఆత్మజ్ఞానం రాదు.

తిలక్‌గారు ఏమన్నారంటే ఒకవేళ నువ్వు ఏమైనా సాధించినా అది భగవంతుడి అనుగ్రహం లేకుండా నువ్వు సాధించలేదు. అది నీ అహంకారం సాధించలేదు, భగవంతుడే సాధించిపెట్టాడు. భగవంతుడు సాధించి ఇచ్చినదానిని, అది నేను సాధించాను నేను సాధించాను అంటే దానివలన అజ్ఞానం పెరిగిపోతుంది, జన్మలు పెరిగిపోతాయి. నువ్వు పనిచెయ్యి, ఫలితం ఎంత వస్తే దానితోనే సంతృప్తిపడు. ఎక్కువ వచ్చిందని సంతోషం వద్దు, తక్కువ వచ్చిందని దుఃఖపడవద్దు, దానివలన ద్వంద్వాలు పెరిగిపోతాయి, నీ స్వరూపానికి దూరమయిపోతావు. భగవంతుడు నీకు ఏపని అయితే కేటాయించాడో అది చెయ్యి. అది చెయ్యకపోతే రాబోయేజన్మలో ఆ పనే నీకు ఎదురవుతుంది. మీరు చేసే పని ఇష్టంగా చెయ్యండి, అయిష్టంగా చెయ్యవద్దు. పనియందు విరక్తి పెట్టుకోవద్దు. ఒకవేళ మీ అత్తగారిని కొంతకాలం చూడవలసిన ప్రారబ్దం మీకు ఉందనుకోండి, ఇదేంకర్మ అని అనుకోకండి, ఇష్టంగా చూసేయండి, ఇష్టంగా చేసినపుడు కష్టం ఉండదు. అయిష్టంతో చేస్తే బంధం పెరిగిపోతుంది, పునర్జన్మలు పెరిగిపోతాయి. నీ డ్యూటీమటుకు అయిష్టంగా చెయ్యవద్దు, ఇష్టంగానే చెయ్యి. మీ ఇంటికి ఎవరైనా బంధువు వచ్చారనుకోండి, ఆయనంటే మీకు ఇష్టలేకపోయినా నువ్వు చెయ్యవలసిన గౌరవం చెయ్యి. ఇలా ఇష్టంలేనిది కూడా ఇష్టం చేసుకుని చేయటం వలన, భగవంతుడు నాకు ఈ డ్యూటీ కేటాయించాడు అనుకొని చేయటం వలన నీకు ఏమవుతుందంటే ఇంతవరకు ఉన్న ప్రారబ్దం నశిస్తుంది, కొత్తగా ప్రారబ్దం రాదు.





ఓం నమో భగవతే శ్రీ రమణాయ



# రమణ భాస్కర



వ్యవస్థాపక సంపాదకులు : బి.వి.ఎల్.ఎన్.రాజు

సంపుటి : 18 | సంచిక : 06 | ఫిబ్రవరి 2013

రమణ భాస్కర
ఆధ్యాత్మిక మాస పత్రిక

పేజీలు : 16

గౌరవ సంపాదకులు
శ్రీమతి P.H.V. సత్యవతి (హైమ)

చందా
సంవత్సర చందా:రు॥ 150/-
విడి ప్రతి : రు॥ 15/-

చిరునామా
రమణ భాస్కర
శ్రీ రమణ క్షేత్రం,
జిన్నూరు – 534 265
ప॥గో॥ జిల్లా, ఆం॥ప్ర॥

పబ్లిషర్
సద్గురు శ్రీ నాన్నగారు
శ్రీ రమణ క్షేత్రం
జిన్నూరు – 534 265
☎ 08814 - 224747
9247104551

ఈ సంచికలో....

అరుణాచలం ... 27-11-2012

పాలకొల్లు ....... 02-12-2012

ప్రింటర్
శ్రీ భవాని ఆఫ్‌సెట్ ప్రింటర్స్
(దుడే శ్రీను) ఎస్.వి.ఆర్. కాంప్లెక్స్,
పాలకొల్లు, 9848716747

## (సద్గురు శ్రీ నాన్నగారి అనుగ్రహభాషణములు, 27-11-2012, అరుణాచలం)

ప్రియమైన ఆత్మబంధువుల్లారా,

ఈ రోజు అరుణాచలదీపోత్సవం. బ్రహ్మదేవుడికి, విష్ణుదేవుడికి జ్యోతిరూపంలో పరమేశ్వరుడు దర్శనమిచ్చిన రోజు. అరుణాచలంలో భగవంతుడు మూడు రూపాలలో ఉన్నాడు. 1. గిరిరూపం, 2. లింగ రూపం, 3. సిద్ధరూపం. బ్రహ్మదేవుడికి, విష్ణువుకి జ్యోతిరూపంలో దర్శన మిచ్చిన తరువాత ఆ జ్యోతిరూపమే గిరిరూపం దాల్చింది. ఇంత పెద్ద కొండని మేము పూజించగలమా అని బ్రహ్మదేవుడు విష్ణువు అడిగితే అప్పుడు అరుణాచలేశ్వరుడు అక్కడ లింగరూపంలో వెలిసాడు. మనం గిరి ప్రదక్షణానికి వెడుతూఉంటే భగవాన్ గట్టుదగ్గర మెయిన్‌రోడ్డుకి రౌండు తిరుగుతాము. ఆరౌండు యొక్క మూలలో గిరిమీద మనలాగే శరీరం ధరించి ఒక వటవృక్షం కింద ఈశ్వరుడు ఉన్నాడు అని పురాణాలు చెప్పాయి. ఆ పురాణం భగవాన్ చదివారు. ఆ సిద్ధపురుషుడిని చూడాలని కొంతదూరం వెళ్ళేటప్పటికి దారి తప్పిపోవటమే కాకుండా అక్కడ ఒక తేనెటీగల పుట్ట భగవాన్ కాలికి తగిలి, ఆ తేనెటీగలు భగవాన్‌ని కుట్టాయి. ఇంక మనం అక్కడకు వెళ్ళలేము అనుకుని వెనక్కి తిరిగి విరూపాక్షగుహకి వచ్చేశారు. అక్కడ ఉన్నవాడు సిద్ధరూపంలో ఉన్న శివుడు. అందుచేత అక్కడకి వెళితే భగవాన్ శరీరం ఉండదు అని ఆయన మనస్సు మార్చేసాడు. ఎవరైనా ఆ సిద్ధపురుషుడిని చూడటానికి వెడతానంటే మీకు చాలా ఇబ్బందులు కలుగుతాయి. ఆ ప్రయత్నం

చేయవద్దు అని చెప్పేవారు. ఆ సిద్ధపురుషుడు లేడా అంటే ఉన్నమాట నిజమే కానీ అక్కడకు వెళ్లలేరు అనేవారు భగవాన్.

మన ఎగ్జిస్టెన్స్ దేహానికి, మనస్సుకి, బుద్ధికి పరిమితమై ఉంటుంది, మనం వీటిచుట్టూ తిరుగుతూ ఉంటాము. మంచివాళ్లని మీరు మంచివారంటే వాళ్లు సంతోషిస్తారు. ఎందుచేతనంటే ఆ మంచితనమే వాళ్లు అనుకుని సంతోషిస్తారు. తెలివైనవాళ్లని మీరు బాగా తెలివైనవారు ఎన్నో ఘనకార్యాలు సాధించారు అంటే వారు సంతోషిస్తారు. ఇలా మన అహంకారం దేహం చుట్టూ, మనస్సు చుట్టూ, బుద్ధిచుట్టూ తిరుగుతూ ఉంటుంది. వీటిని ఓవర్‌కమ్ చేయటం కష్టం. మనం మాటలు చెప్పకున్నంత తేలికకాదు. వీటిని ఓవర్‌కమ్ చేస్తేకానీ మనకి సత్యసాక్షాత్కారం అవ్వదు. మనం నిజంకాని నేనుని, నిజం అనుకుని అది కల్పించే వస్తుజాలంతోటి తాదాత్మ్యంపొంది అవికూడా నిజం అనుకుంటున్నాము. దేహగతమైన నేనే నిజం కానప్పడు, ఆ నేనుకి వచ్చే ఇతర గొడవలు ఎలా నిజమౌతాయి. నీ హృదయములో ఒక సత్యం ఉంది. వాడే నారాయణుడు. పునర్జన్మల నుంచి, దుఃఖము నుంచి, అశాంతినుంచి నారాయణుడు విడుదల చెయ్యగలడు కాని ఇంక ఎవ్వరూ నిన్ను విడుదల చేయలేరు. సత్యము ఎక్కడో ఉంది అని నీకు అనిపిస్తోంది. బయట ఎక్కడ ఏమీ లేదు. ఉన్నదేదో అది నీ హృదయంలోనే ఉంది. మీకు వ్యక్తిగత జీవితంలో సుఖం ఉన్నా, కష్టంఉన్నా ఇవన్నీ మనస్సుయొక్క కల్పితమేకాని, లోపల ఉన్న సత్యానికీ, ఈ కష్టాలకీ ఏమీ సంబంధం లేదు. మన జీవితలక్ష్యం ఏమిటి అంటే ట్రూత్‌ని రియలైజ్ చెయ్యాలి.

నీకు ఒక దేహము ఉంది, కానీ ఆ దేహము నువ్వుకాదు. ఈ పుస్తకం నాదేకాని, పుస్తకం నేను కాదు. అలాగే మనస్సుకూడా ఉంది. ఆ మనస్సు మీరు కాదు. కాని విషయం మీరు కానట్టు తెలుసుకునే వరకూ ఉన్న సద్వస్తువు మీకు అనుభవంలోనికి రాదు. హృదయంలో ఉన్న సద్వస్తువు దగ్గరకి పంపే టీచర్సు కనబడటం లేదు అని లియో టాల్‌స్టాయ్ అన్నాడు. మనస్సే నిజం అనుకుని, ఈ మనస్సు కల్పించిన విషయాలే నిజం అనుకుని మీరు చనిపోయేవరకూ వీటి చుట్టూ తిరుగుతూ టైమ్ వేస్ట్ చేసుకుంటున్నారు, ఎనర్జీ వేస్ట్ చేసుకుంటున్నారు. ఈ అహంకారం ఎలా ఉంటుంది అంటే ఎస్పార్క్ నెగ్‌లెక్టెడ్ బర్న్స్ ది హౌస్ అని. అంటే ఒక నిప్పురవ్వ ఉంది అనుకోండి, అదేం చేస్తుంది అని మీరు ఊరుకుంటే







బైబిల్‌లో ఐ యామ్ దట్ ఐ యామ్ అన్నాడు. ఈ వాక్యం ఎంత బ్యూటిఫుల్‌గా ఉంది అన్నారు భగవాన్. మీకు అందరికి ఉండాలని ఉందా? చనిపోవాలని ఉందా? అందరికీ ఉండాలనే ఉంది. ఆ ఉండటమే దేవుడు. నేను ఉన్నాను, ఆ ఉన్నదేదో నేనై ఉన్నాను అంటే నీకు చావులేదని అర్థంకదా. ఏదైతే ఉందో దానితోటి తాదాత్మ్యం పొందినవాడే అమృతత్వం పొందుతాడు అంటే మృత్యువులేని స్థితిని పొందుతాడు. ఆ స్థితిని పొదటానికి ప్రయత్నం చేయండి.

సముద్రంలో ఎంతనీరు ఉందో అంతకంటే ఎక్కువ శాంతి నీ హృదయంలో ఉంది. కాని అది నీకు అందటం లేదు. హృదయంనుండి సహస్రారానికి ఒకనాడి ఉంటుంది, దానిని అమృతనాడి అంటారు, అది ఓపెన్ అవ్వాలి. అది ఎప్పడు ఓపెన్ అవుతుందో మనం చెప్పలేము. మన తెలివితేటలవలన అది ఓపన్ అవ్వదు. దానికి గురువు అనుగ్రహం ఉండాలి, ఈశ్వరానుగ్రహం ఉండాలి. ఆ నాడి ఓపెన్ అయితే నువ్వు భరించలేనంత శాంతి, సుఖం వచ్చి నీ సహస్రారాన్ని ముంచేస్తాయి. అప్పడు నీకు ఈ శరీరంతో గాని, మనస్సుతోగాని, ప్రపంచంతోగాని, దేవుడితోగాని దేనితోనూ పనిలేదు. మీకు కోరికలు ఏమీలేవు అనుకోండి, ఒకవేళ దేవుడు వచ్చి మీ ప్రక్కన కూర్చున్నా మీకు ఆయనతో పనిఏముంది? అమృతానుభవం పొందినవాడికి దేహంఉన్నా, దేహం లేనివాడితో సమానం, ప్రపంచం ఉన్న లేనివాడితో సమానం, ఇవి అన్నీ వట్టి మాటలు కాదు, ఇది మీకు అనుభవంలోనికి రావాలి. అమృతానుభవం గురించి, ఆత్మజ్ఞానం గురించి అడగటం మానేసి ఒకసారి భగవాన్‌ను ఆ కోరిక ఎలా నెరవేరుతుంది? ఈ కోరిక ఎలా నెరవేరుతుంది? అని ఏవో చిల్లర గొడవల గురించి అడుగుతున్నారు. అపుడు భగవాన్ ఒకమాట చెప్పారు. ఏనుగుమీద కూర్చుని తిరిగేవాడికి సరదాకోసం గాడిద ఎక్కి ఊరేగుదాము అని ఉంటుందా? ఏనుగు మీద తిరిగేవాడు గాడిద ఎక్కుదామని అనుకోడు. అలాగే ఆత్మస్థితిని పొందినవాడికి మీరు అడిగే చిల్లర ప్రశ్నల గొడవ ఉండదు అని చెప్పారు.

నువ్వు కర్మచేయుటానికే పనికి వస్తావు. ఫలితం ఎక్కువ రావచ్చు, తక్కువ రావచ్చు, అది నీ చేతిలో లేదు. ఫలితం నా చేతిలో లేదు అనుకొని పని మానకు. పనిచెయ్యి, ఫలితం గురించి ఆలోచించవద్దు. ఎందుచేతనంటే ఫలితం గురించి ఆలోచించటం వలన

మమకారం అంటారు.  నేను, నాది ఉన్నంతకాలం మీకు చావులు తప్పవు, జన్మలు తప్పవు. దుఃఖం తప్పదు, శవాలను మోస్తూ ఉండవలసిందే. రాగద్వేషాలు లోపలకు ప్రవేశించకుండా చూసుకోవాలి.  అవి లోపలకు ప్రవేశిస్తే మనం ఫెయిలయిపోతాము, అవి మన మనస్సును విషపూరితం చేసేస్తాయి.  అవి లోపలకు ప్రవేశించాక వాటిని బయటకు కక్కించటం చాలా కష్టం అందుచేత అవి లోపలకు ప్రవేశించకుండా కాపలా కాసుకోవాలి.  రాగద్వేషాలను బట్టే నువ్వు పుణ్యం, పాపం చేస్తావు.  నీకు రాగద్వేషాలు లేవు అనుకో అసలు పుణ్యం, పాపం చేయనక్కరలేదు.  నీకు నాది అనేది లేదు అనుకో ఎక్కడా బంధంలేదు.  నాది అనేది వచ్చినపుడే బంధం వస్తుంది.  నువ్వు వైరాగ్యం పెంచుకొంటే బంధంపోతుంది.

ఇపుడు మీకు శరీరంతో తాదాత్మ్యం ఉంది కాబట్టి ఈ శరీరం చనిపోయేటపుడు నేను చనిపోతున్నాను అని మీరు అనుకొంటారు.  ఏ నేను అయితే చనిపోతున్నాను అనుకొంటోందో అది అబద్ధమైననేను.  శరీరానికి చావు ఉంది కాని నీ లోపల ఉన్న సత్యవస్తువుకు మరణంలేదు.  శరీరం చనిపోకముందే నీకు లోపల ఉన్న సత్యవస్తువుతో తాదాత్మ్యం కుదిరితే, అది నువ్వుగా ఉండగలిగితే శరీరం చనిపోయేటపుడు ఆ శరీరంతో నాకు సంబంధం తెగిపోతోంది అనుకొంటాడుకాని నేను చనిపోతున్నాను అని వాడు అనుకోడు.  శరీరం పోతోంది కాని తాను పోవటం లేదని వాడికి తెలుస్తూ ఉంటుంది.  అదే అమృతత్వం.  అప్పుడు వాడు సుఖంగా ఉంటాడు, శాంతిగా ఉంటాడు, రావటం పోవటం గొడవ వాడికి లేదు అంటే ఇంక వాడికి ప్రయాణాల గొడవ లేదు.  ఆత్మజ్ఞానం కలిగినపుడు మీ శరీరానికి సంబంధించినదంతా కాలిబూడిద అయిపోతుంది.  రమణమహర్షి గారిని ఒక ప్రశ్న అడిగారు వాడికి అమృతత్వం రాలేదు అనుకోండి, ఈ దేహమే నేను అనుకొంటూ చనిపోయాడు అనుకోండి, వాడు ఏ లోకాలకు వెళతాడు, వాడి పరిస్థితి ఏమిటి అని అడిగారు. భగవాన్ ఏమన్నారంటే చాలా లోకాలు ఉన్నాయి.  మంచిగుణాలు ఉన్నవాడు మంచిలోకాలకు, చెడ్డగుణాలు ఉన్నవాడు చెడ్డ లోకాలకు వెళతాడు అని చెపుతూ ఆయన దగ్గర ఉన్న శుద్ధ అద్వైతం చూడండి.  ఈ శరీరం చనిపోయాక  ప్రయాణం చేసే ఈ జీవుడు ఎంత నిజమో ఆ లోకాలు కూడా అంతే నిజం అని చెప్పారు అంటే జీవుడు అబద్ధం అని చెప్పటం.  దేవుడికి ఒక రూపంలేదు, దేవుడికి ఒక పేరు లేదు.  ఈ రూపాలు, పేర్లు అన్నీ కల్పించబడ్డాయి.







ఆ నిప్పురవ్వే పెద్దమంట అయిపోయి మీ ఇల్లు అంతా తగలబెట్టేస్తుంది.  అందుచేత మీకు ఏమైనా అభిప్రాయబేధాలు ఉన్నా మీరు సాత్వికంగా మాట్లాడుకుని అది పరిష్కారం చేసుకోవాలి కానీ, అదేమి చేయగలదు అని దానిని అశ్రద్ధ చేస్తే నిప్పరవ్వలాగే ఆ గొడవలు పెద్దవి అయిపోతాయి.  ఇంటిదగ్గర, సమాజంలో అన్ని తగవులకీ అహంకారమే కారణం. అందుచేత మీరు జీవితయాత్రలో మెళకువగా ఉండి, సాధ్యమైనంతవరకూ మనస్సులో శాంతిగా ఉంటే మీకు సుఖం తెలుస్తుంది.  మనస్సు శాంతిగా లేకపోతే మీ హృదయంలో సుఖం ఉన్నా దానిని మీరు అందుకోలేరు.

మీరు బయట ఏదో సాధించటంకాదు.  అది అంతా స్వప్నమే.  మీరు ఏదైతే నేను నేను అనుకుంటున్నారో, ఆ నేనుని మీరు నిజం అనుకుని జీవితం పొడుగునా ఆ నేను చుట్టూ తిరుగుతున్నారు.  చాలా దుఃఖాన్ని  అనుభవిస్తున్నారు.  ఆ నేను పోతే మీరు ఇంక ఉండరు అనుకుంటున్నారు. దానిని ముట్టుకోవటానికే మీకు భయం.  చావు అంటే మీకు భయం.  ఎవరికి భయం వేస్తోంది.  శరీరానికి భయం వేయటంలేదు, నేనుకు  భయం వేస్తోంది.  ఇక్కడ మీరు బాగా అర్థం చేసుకోవలసింది ఏమిటంటే, మీరు చనిపోయేటప్పుడు శరీరం చనిపోతోంది కాని నేను చనిపోవటంలేదు.  ఈ శరీరం నాది అని ఎవరు అనుకుంటున్నారో ఆ నేను బాధపడుతుంది కానీ శరీరం బాధపడదు.  అయితే శరీరం నేను అనుకునేది ఏదో దానిని పట్టుకుని డిస్ట్రాయ్ చేయాలి,   దానినే మిధ్యానేను అని కూడా అంటారు.  దానిని నువ్వు ఎంత సత్యము అనుకుంటున్నావో అది అంత అసత్యము.  లోకంలో గొడవలు అన్నీ ఈ అబద్ధమైన నేనుకే కావాలి.  నిజము కానిదానిని నువ్వు నిజం అనుకుంటున్నావు.  నువ్వు అలా అనుకోవటం కనుక మానేస్తే అపుడు నువ్వు నో ఐస్టేట్ పొందుతావు.  కానీ మనం ఏమనుకుంటున్నాం అంటే నేను పోతే మనం పోతాం అనుకుంటున్నాము.  కానీ ఆ నేను పోతే మనం ఉంటాం అని భగవంతుడే చెబుతున్నాడు. అది ఎవరికీ నమ్మకం లేదు.  అసలు నేను అనేది లేకుండా మనం ఉండవచ్చు అనే అనుభవం ఇక్కడ ఎవరికీ లేదు.  ఈ నేను పోయిన తరువాత ఏదైతే ఉందో ఆ ట్రూత్‌ని ప్రత్యక్షంగా దర్శనం చేసినవాడే ఋషి.

నువ్వు శరీరమే నేను అనుకున్నా, మనస్సే నేను అనుకున్నా, అహంభావనే నేను

అనుకున్నా, ఇలా నువ్వు 90 అనుకో. కానీ నువ్వు అనుకున్నది ఏదీ నువ్వు కాదు. ఇది అంతా మనస్సు కల్పించిన గొడవ. నువ్వు ఏదిగా ఉన్నావో అది మాత్రమే నిజం. దుఃఖము, సంతోషము ఇవన్నీ మనస్సులో ఉన్నాయి. దుఃఖము చైతన్యంలో లేదు. నువ్వు చైతన్యం దగ్గరకి చేరితే దుఃఖము అనేది ఎలా ఉంటుందో తెలియని స్టేట్ నీకు వస్తుంది. ఇప్పుడు నేను, నేను అని చైతన్యం అనటంలేదు, దేహం అనటంలేదు, మైండు అంటోంది. అందుచేత నిన్ను నోమైండ్ స్టేట్‌కి పంపించటానికే మహర్షులు, మహాత్ములు, యోగులు యొక్క ప్రయత్నం. ఒక్క జ్ఞానిమాత్రమే లోకానికి శాంతి ఇవ్వగలడు, జ్ఞానం ఇవ్వగలడు. నీ దగ్గర ఏదైనా ఉంటే అది ఇతరులకి ఇవ్వగలవు. నీదగ్గర ఏమీ లేకపోతే నువ్వు ఇతరులకి ఏమీ ఇవ్వలేవు. కనిపిస్తున్న మనుషుల మీదే ప్రేమ లేనపుడు కనిపించని దేవుడి మీద నాకు ప్రేమ ఉంది అంటే అది ఎవరూ నమ్మకండి అనేవాడు వివేకానందుడు. పుణ్యక్షేత్రాలకి వెళ్ళటం ఎందుకంటే, పుణ్యక్షేత్రాలలో అనేకమంది మహాత్ములు జీవించారు. వాళ్ళ వైబ్రేషన్స్ మనకి వస్తాయి. మహాత్ముల దర్శనం చేసుకోవటం వల్లకూడా మీ బుద్ధిలో కొంత మార్పు వస్తుంది. నా దర్శనం అయ్యాక నీకు మంచి బుద్ధి కలిగింది, కానీ నన్ను చూడకముందు ఎవరికైనా సహాయం చేద్దాం అని నీకు అనిపించిందా? లేదు. నన్ను చూశాక నువ్వు మంచి పనులు చేశావు అని వివేకానందుడు అన్నాడు.

**విహాయ కామాన్ యస్సర్వాన్ పుమాంశ్చరతి నిస్పృహః,**
**నిర్మమో నిరహంకారః సశాన్తి మధిగచ్ఛతి, (భ॥ 2.71)**

మీరు శ్లోకాన్ని అర్థం చేసుకొంటే శోకం పోతుంది. కోరికలు అన్నింటినీ త్యజించి, అహంకార, మమకారములయందు స్పృహరహితుడై చరించు పురుషుడు శాంతిని పొందుచున్నాడు. మాకు శాంతిలేదని అందరూ అంటారు. ఒక్క బ్రాహ్మీస్థితి పొందినవాడు మాత్రమే శాంతిని పొందుతాడు. మీకు ఏదైనా కోరిక వచ్చింది అనుకోండి, ఆ కోరిక నెరవేరితే మైండ్‌కి పొంగు వస్తుంది. నెరవేరకపోతే మైండ్ కుంగిపోతుంది. ఎవరికి ఏ కోరిక వచ్చినా ఆ కోరికని శాటిస్‌ఫై చేయకుండా దానిని కంట్రోలు చేసుకుంటే శాటిస్‌ఫై చేసిన దానికంటే కూడా ఎక్కువ సుఖం వస్తుంది. మీరు ప్రాక్టికల్‌గా చేసి చూడండి. మీకు ఇంటి దగ్గర టి.విలు ఉన్నాయి, పొలాలు ఉన్నాయి, బ్యాంకు ఎక్కౌంట్లు ఉన్నాయి. ఇలా మీకు సర్వస్వం







చూడలేకపోతున్నారు. శరీరానికి సెక్స్ ఉంది కాని ట్రూత్ ఈజ్ సెక్స్‌లెస్ అని చెప్పారు.

వాళ్ళకోసం, వీళ్ళకోసం ఏడుస్తారేమిటిరా, మీరు బాగుపడాలి అని ఏడవరేమిటి అనేవాడు రామకృష్ణుడు. మా ఇంట్లో పరిస్థితులు బాగాలేదు అని ఏడుస్తున్నారు కదా, ఎక్కడ చూసినా ఏడుపే. దేవుడి గురించి ఏడ్చేవాడిని ఒక్కడిని తీసుకొనిరండి అనేవాడు. మీకు ఏడవటమే పని, ఏడుపు ఎలాగు మానరు, పోనీ ఆ ఏడ్చేది ఏదో దేవుడికోసం ఏడవరాదా, ఆత్మసాక్షాత్కారం కోసం ఏడవరాదా. ఈ రోజు పచ్చగా ఉండి రేపు ఎండిపోయే విషయాలగురించి ఏడుస్తారెందుకు అనేవారు. నువ్వు కానిదానిని నువ్వు అనుకొంటున్నావు. నువ్వు ఏదైతే కాదో దానిని నువ్వు అనుకొన్నంతకాలం నువ్వు ఏదిగా ఉన్నావో అది నీకు తెలియబడదు. నువ్వు ఆధ్యాత్మికంగా ఎందుకు అభివృద్ధిలోనికి రాలేకపోతున్నావు అంటే నువ్వు నిరంతరం నీ యోగక్షేమాల గురించి ఆలోచించుకొంటున్నావు. నీవు ఇతరుల గురించి ఎప్పుడైనా ఆలోచించావా? నీకు దైవచింతన ఉందా? నువ్వు నీ యోగక్షేమాల గురించి ఆలోచించుకోవటం తగ్గించుకొని దైవచింతన చేస్తూంటే నీ మనస్సుకు లోచూపు కలుగుతుంది. నీ మనస్సులోపలకు ప్రయాణం చెయ్యకపోతే నీకు ఆత్మజ్ఞానం కలుగదు, హృదయంలో ఉన్న సద్వస్తువు నీకు తెలియబడదు.

మీ దేహప్రారబ్దంలో ఏది రావలసి ఉందో అది మీ ప్రయత్నంతో సంబంధంలేకుండా వచ్చేస్తుంది. కోరికవల్ల ఏమీ రాదు, మీ కోరికకు బలం లేదు. మీరు చేసే పనులు అయిపోతే అది మీ తెలివితేటలవలన అయ్యింది అంటారు, పని అవ్వకపోతే దురదృష్టం వెంటాడుతోంది అంటారు. ఇక్కడ అదృష్టం, దురదృష్టం ఏమీ లేదు. మీ సంకల్పం, ఈశ్వరసంకల్పం కలిసినపుడు ఆ పని అవుతుంది కాని మీ తెలివితేటలవలన గడ్డి పరకను కూడా కదపలేరు. ఏ ప్రారబ్దం అనుభవించటానికి మీ శరీరం ఈ భూమి మీదకు వచ్చిందో అది అనుభవించే వరకూ మీ శరీరం ఈ భూమిమీద తిరుగుతుంది, తరువాత చనిపోతుంది. నేను ధనవంతుడిని కాదు అనుకొంటున్నారా ఏ కోరికలేనివాడు ధనవంతుడే. కోరికలు ఉన్నవాడు పేదవాడే ఎందుచేతనంటే కోరిక ఉన్నప్పుడు ఎంతఉన్నా లేదులేదు అనుకొంటాడుకదా! ఎవడైతే డిజైర్‌లెస్ స్టేట్‌ను పొందాడో వాడు అమృతత్వాన్ని పొందుతాడు.

మనిషిని బంధించేవి రెండే నేను, నాది. నేనును అహంకారం అంటారు, నాదిని

పుట్టారా అన్నారు. ఏసి గదిలో వారుపుట్టలేదు, మీరూ పుట్టలేదు కాని ఇపుడు ఏసి గదిలో ఉండటానికి మీకు అవకాశం ఉంది కదా అని అన్నాను. అంటే అవకాశం వచ్చినంతమాత్రం చేత మనం భోగాలు నేర్చుకోవాలా అన్నారు. ఇప్పుడు నా దగ్గర డబ్బు ఉందని మీరు అలా చెపుతున్నారు. ఆ డబ్బుతో నేను మంచి పనులు చేయాలా లేకపోతే భోగాలు అనుభవించాలా? భోగాలు అనుభవించటానికి ఈ డబ్బు సంపాదించామా? అయితే నా సంకల్పం వలన ఈ ధనం రాలేదు, దైవికంగా వచ్చింది. ఇప్పుడు దైవికంగా వచ్చిందని భోగాలు ఎక్కడ నేర్చుకొంటాను అన్నారు. డబ్బు ఉంది కదా ఏదో అనుభవించమని మీరు చెపుతున్నారు. అనుభవించేటప్పుడు బాగానే ఉంటుంది కాని తరువాత అనేక వికారాలు పుడతాయి అని చెప్పారు.

అలగ్జాండర్ చాలా దేశాలను జయించాడు. అలగ్జాండర్ ది గ్రేట్ అంటారు. ఆయన చనిపోయిన రోజున శవాన్ని పెట్టిలో పెట్టి తీసుకుని వెళ్ళేటప్పడు ఆ పెట్టికు రెండు రంధ్రాలు చేసి చేతులు బయటకు పెట్టమని చెప్పాడు. చేతులు బయటకు పెట్టి శవాన్ని తీసుకొని వెళ్ళమంటున్నారు ఏమిటి అని అడిగితే అలగ్జాండర్ చాలా దేశాలను జయించాడు, ఇన్ని దేశాలను జయించినవ్యక్తి ఒట్టి చేతులతో వల్లకాటికి పోతున్నాడు అని ఈ ప్రపంచానికి చూపించడానికి రెండు చేతులు బయటకు పెట్టి శవాన్ని తీసుకొనివెళ్ళమని చెప్పాడు. రామకృష్ణుడు అనేవాడు నన్ను ఎవడు అనుకుంటున్నారు, నేను మీకు ఎలా కనిపిస్తున్నాను. నువ్వు శరీరానికి, మనస్సుకు పరిమితం అయి ఉన్నావు, నన్ను కూడా దానికి పరిమితం చేసేస్తావా? నీ అజ్ఞానాన్ని తీసుకొని వచ్చి నాకు రుద్దుతావా? మీలాగ ఒక దేహం ఉన్నవాడిలా మీకు కనిపిస్తున్నాను, నాకు దేహం ఉన్నపుడు కూడా దేహరహితుడిగా ఉన్నానని మీకు తెలియటంలేదా. నన్ను మీరు మగవాడు అంటున్నారు ఏమిటి? ఆత్మ మగవాడా, ఆత్మస్త్రీయా? కాదు ఆత్మ సెక్స్‌లెస్. పదిమంది స్త్రీలు వచ్చి అక్కడకూర్చుంటే ఆయన వారి మధ్యన కూర్చున్నారు, నా శరీరాన్ని బట్టి, నా గెడ్డాన్ని బట్టి నేను పురుషుడనా? స్త్రీ పురుష భావం నాకు ఉందా? మీరు దేహంతో తాదాత్మ్యంపొంది ఉన్నారు కాబట్టి నన్ను కూడా అలాగే చూస్తున్నారు. నేను శరీరంతో తాదాత్మ్యం పొందితే నేను పురుషుడినే. అయితే నాకు దేహంతో తాదాత్మ్యం ఉందా? ఉందని మీరు అనుకొంటున్నారు కాబట్టి దూరం జరుగుతున్నారు. మీరు లోపలకు







ఉన్నప్పటికీ మీకు మైండ్ కంట్రోలులో లేకపోతే దుఃఖమే మిగులుతుంది, కాని ఎన్నడూ సంతోషం రాదు. నాట్ కంఫర్ట్ బట్ కంట్రోలు ఈజ్ హేపీనెస్, ఈ వాక్యం ఒక్కటీ జ్ఞాపకం ఉంచుకోండి. మీరు సాధన ఎందుకు చేయాలంటే మీ వివేకాన్ని ఉపయోగించి, మీ వైరాగ్యాన్ని ఉపయోగించి ఏ ఇంద్రియం ఏ విషయం మీద వాలుతోందో చూచుకుని దానిని డిస్‌కనెక్ట్ చెయ్యాలి. దానిని డిస్‌కనెక్ట్ చేసి ఆ సంబంధాన్ని డిస్ట్రాయ్ చేస్తేనే కాని మీ మనస్సు అంతర్ముఖం అవ్వదు. అంతర్ముఖం అయితేకానీ ఆత్మజ్ఞానం రాదు. వేలాది జన్మలనుంచి ఈ మనస్సును అమృతం, అమృతం అనుకుంటున్నాము. ఇపుడు అది అమృతం కాదు, అది విషం అని మనకి అర్ధమయ్యింది. విషం అని అర్ధమైన తరువాత కూడా మీరు సాధన చెయ్యకపోతే టైము వేస్టు. మనకి ఒకోసారి శాంతిగా ఉంటుంది. అది నిజం కాదు. మీరు ధ్యానం చెయ్యటం వలనో, యోగాభ్యాసం వలనో మనస్సు అణగిఉన్నప్పడు మనకి శాంతి కలుగుతుంది. మనస్సు మళ్ళీ విజృంభించినపుడు అశాంతి వచ్చేస్తుంది. మనం మనస్సుని కంట్రోల్ చెయ్యటమే కాదు, మనస్సుని డిస్ట్రాయ్ చెయ్యాలి. మైండుని డిస్ట్రాయ్ చెయ్యాలి అంటే ముందు మైండుకి కంట్రోలు నేర్పాలి. మీరు నన్ను చంపటం తెలిక, నేను మిమ్మల్ని చంపటం తెలికే, దానికి కత్తి ఉంటే సరిపోతుంది. ఈ మైండును నేనే అనుకుంటున్నాను కదా, దానిని నేను ఎలా చంపుకుంటాను. ఇది చాలాకష్టం. ఆ నేనును చంపుకోవాలంటే ఈశ్వరుడి దయ ఉండాలి, గురువు అనుగ్రహం ఉండాలి.

రమణమహర్షిగారు చెప్పిన సిద్ధాంతం ఏమిటంటే మనకంటే దేవుడు వేరుగా ఉన్నాడా, లేదా అని అలా పరిశీలించకండి. దేవుడు లేకుండా అసలు మనం ఉన్నామా? మనం లేము. ఉన్నవాడు దేవుడు. ఉన్నవాడు ఆయనే అయినప్పడు వాడి సంకల్పం నెరవేరుతుంది కాని మన సంకల్పం ఎలా నెరవేరుతుంది? నువ్వు ఏదో ఒకటి అనుకున్నా, అనుకునేది జీవుడి సంకల్పం, జరిగేది ఈశ్వర సంకల్పం అన్నారు. మీరు దేని మీదా ఆసక్తి పెట్టుకోవద్దు. జీవితంలో జరిగిపోయిన గొడవల మీద స్పృహ కూడా ఉండకూడదు. చేలో నీళ్ళు బయటకి వెళ్ళిపోయాయి అనుకోండి, మళ్ళీ కొత్తగా నీళ్ళు పెట్టుకోవటానికి నువ్వు ప్రయత్నం చెయ్యాలి కాని చేలో నీళ్ళు వెళ్ళిపోయాయి అని నువ్వు అనుకుంటే చేలోకి తిరిగి నీళ్ళు వస్తాయా? రావు. అలాగే జీవితంలో జరిగిన గొడవలు గురించి మీరు బాధపడకుండా

ఆ సంఘటన లోంచి మీరు పాఠాలు నేర్చుకోవాలి. ఇంక భవిష్యత్తులో మన జీవితాన్ని నిర్మించుకోవటానికి మనం ప్రయత్నం చెయ్యాలి కాని ఇది ఇలా ఎందుకు జరిగిందని ఆలోచన ఉండకూడదు. జరిగిపోయిన విషయాలయందు స్పృహలేకుండా ఉంటే, వాడు మాత్రమే శాంతిని పొందుతాడు. నువ్వు నో ఐ స్టేట్‌ని పొందాలి. అక్కడకు చేర్చాలని రమణమహర్షిగారి టీచింగు. వివేకానంద కొంతకాలం దారిద్ర్యం అనుభవించాడు. దారిద్ర్యం అంటే ఇంత బాధ ఉంటుందికదా అని అది అనుభవించిన తరువాత ఆయనకు తెలిసింది. ఆకలితో ఎవరైనా బాధపడుతోంటే ఆయన దగ్గర ఏది ఉన్నా ఇచ్చేసేవాడు. నువ్వు ఏదైనా బాధ అనుభవిస్తే నీకు తెలుస్తుంది కాని ఎదుటి వాళ్ళకి నీతులు చెప్పటం వల్ల నీకేమీ తెలియదు. నాకు జీవితం చాలా పాఠాలు నేర్పింది అన్నారు గాంధీజీ. నేను చిన్నప్పుడు దొంగతనాలు చేసేవాడిని . నేను దొంగతనాలు చేస్తున్నానని తెలిసాక మా తండ్రిగారు నన్ను కొట్టలేదు, తిట్టలేదు. నువ్వు పెద్దవాడవవుతున్నావు అనుకున్నాను గానీ దొంగ అవుతావని నేను అనుకోలేదు అని కళ్ళమ్మట నీళ్ళు పెట్టుకున్నారు. ఆయనకు కళ్ళనీళ్ళు రావటంలో నాలో మార్పు వచ్చింది, మళ్ళీ ఎప్పుడూ దొంగతనం చేయలేదు అన్నారు గాంధీగారు.

మనం సాధన చేస్తున్నాము కానీ దేహగతమైన నేనుని పోగొట్టుకోవటం మనకి ఇష్టంలేదు. నేను ఉంటేనే మనం ఉంటాము ఆ నేను లేకపోతే మనం ఉండము అని మనకు భయం. అసలు కీలకం అది. కానీ నో ఐస్టేట్‌లో కూడా వాడు ఉంటాడు. అపుడు వాడు గాడ్‌లెస్, వరల్డ్‌లెస్, బోడీలెస్, మైండ్‌లెస్. ఏది లెస్ అయినా వాడికి ఏమీ ఉండదు. వాడు ఉన్నాడన్న సంగతి వాడికి తెలుస్తూ ఉంటుంది. దుఃఖం తాలూకు స్పర్శకూడా వాడికి తగలదు. వాడు ఎప్పుడూ శాంతిగానే ఉంటాడు. మనం ఇప్పుడు దేహంగా ఉన్నాము, మనస్సుగా ఉన్నాము, ఇంద్రియాలుగా ఉన్నాము. ఒకో ఇంద్రియానికి ఒకో ఆబ్జక్టు ఉంటుంది. అదే నిజం అనుకుంటున్నాము అంటే నిజం కానివి అన్నీ నిజం అనుకుంటున్నాము. ఇవి అన్నీ నిజం కాదని నీకు గోచరమైతే, అంటే నీకు స్పష్టంగా తెలుస్తుంటే అప్పుడు నో ఐ స్టేట్‌కి వెళతావు. అదే కరెక్ట్‌స్టేట్. అక్కడ నీకు దుఃఖం ఉండదు. అక్కడకి వెళ్ళేవరకూ నువ్వు దుఃఖరహితుడవు అవ్వలేవు. నారదుడు గురువు దగ్గర విద్య నేర్చుకున్నాడు. నేను కష్టపడి విద్యలన్నీ నేర్చుకున్నాను కానీ నాకు దుఃఖం పోవటంలేదు, అశాంతిపోవటంలేదు అని







వస్తూ ఉంటుంది. దాని కాలం పొడిగించుకోండి, అందులో నిలబడి ఉండటం నేర్చుకోండి. మిమ్మల్ని ఎవరైనా తిడుతున్నారు అనుకోండి, ఇందులో లాభం ఏమిటి అంటే అప్పుడు కనుక మీరు సహనంగా ఉంటే మీలో ఏమైనా దోషాలు ఉంటే అవి వారికి వెళ్ళిపోతాయి. ఆచార్యుల వారిని ఒక ప్రశ్న అడిగారు. "ఒకడు కష్టపడి, కష్టపడి సాధన చేసి ఆత్మజ్ఞానం పొందాడు అనుకోండి. వాడు జీవుడుగా ఉన్నప్పుడు చేసిన పుణ్యాలు, పాపాలు ఉంటాయి కదా. ఆ కర్మ ఎవడు అనుభవిస్తాడు?" అని అడిగారు. ఆయన ఏమని చెప్పారు అంటే "జ్ఞానిని ఎవడైతే గౌరవిస్తున్నాడో వాడికి ఇంతకు ముందు ఆయన చేసిన పుణ్యం వెళుతుంది, జ్ఞానిని ఎవడైతే విమర్శిస్తున్నాడో ఆయన ఇంతకు ముందు చేసిన పాపం వాడికి వెళుతుంది అంటే జ్ఞానిని తిట్టటం ఇదొపెద్ద ప్రమాదం అని ఆచార్యులవారు చెప్పారు. అందుచేత మాటలదగ్గర చాలా జాగ్రత్తగా ఉండాలి, పదిసార్లు ఆలోచించి ఒకమాట మాట్లాడాలి.

వాల్మీకి సంసారాన్ని పోషించుకోవటానికి అనేకమందిని చంపి వారి దగ్గరనుండి డబ్బు దోచుకొనిపోయేవాడు. ఒకసారి నారదుడు వాల్మీకిని అడుగుతాడు నువ్వు మనుషులను చంపుతున్నావు. దానివలన నీకు పాపం వస్తుంది. అందువలన నీవు ఇంటికి వెళ్ళి నీ కుటుంబసభ్యులతో నేను మనుషులను చంపి డబ్బు సంపాదించి తెస్తున్నాను, దానివలన నాకు పాపం వస్తుంది కదా, నా పాపాన్ని మీరు ఏమైనా పంచుకొంటారా? అని అడుగు అని చెప్పాడు. కుటుంబసభ్యులు ఏమన్నారంటే మమ్మల్ని పోషించవలసిన బాధ్యత నీకు ఉంది, నీపాపం మేము ఎందుకు పంచుకొంటాము, ఆపాపాన్ని నువ్వే భరించు అని చెప్పారు. అపుడు వాల్మీకి నారదుడి దగ్గరకు వచ్చి నేను దొంగతనం చేసి పట్టుకొని వెళితే వారు తింటారట కానీ నా పాపం వారు భరించనంటున్నారు అని చెప్పాడు. ఇప్పుడు విషయం నీకు అనుభవం అయింది కదా, ఇవి అన్నీ మమకారంతో చేసే పనులు అన్నాడు నారదుడు. క్రమశిక్షణ లేకపోతే మనిషి బాగుపడడు. బి.వి.రాజుగారు కొన్ని విషయాలలో మనకు ఆదర్శవంతుడు. నెలకు 300 రూపాయల జీతం వచ్చినప్పుడు ఆయన ఎలా ఉన్నాడో, వేలకోట్లు సంపాదించిన తరువాత కూడా అలాగే ఉన్నాడు. ఏవండీ భీమవరంలో చాలా వేడిగా ఉంటుంది. మీరు కూర్చొన్న గదిలో ఏసి లేదు. ఇప్పుడు సామాన్యజనమే ఏసి పెట్టుకొంటున్నారు కదా అని బి.వి.రాజు గారితో అన్నాను. ఈ జనం అందరూ ఏసి గదులలో

మాత్రమే ముముక్షత్వం కలుగుతుంది. మిగతావారు అందరూ భక్తులకింద కనిపిస్తారు కాని వారికి లోకానికి సంబంధించిన వాసనలు ఉంటాయి. వెంకటేశ్వరస్వామి దగ్గరకి వెళ్ళి వారికి ఏదో కోరిక ఉంటుంది కదా ఆ కోరిక కోరుకొంటారు కాని జ్ఞానం, వైరాగ్యం ఎవ్వరికీ అక్కరలేదు. సత్పురుషుల సహవాసం వలన మనకు ముముక్షత్వం వస్తుంది కాని లేకపోతే రాదు.

ఏ పూజ చేస్తే ఏ భోగం వస్తుందో ఇవి అన్నీ వేదాలలో చెప్పారు. నీ కోరికలు నెరవేరే మార్గాలు కూడా వేదంలో చెప్పారు. నీకు ఆత్మజ్ఞానం కావాలి అంటే, పునర్జన్మలేని స్థితిని నువ్వు పొందాలి అంటే ఈ గొడవలు అన్నీ వదిలెయ్యి. ఆ భోగాలయందు, వాటి సాధనల యందు నువ్వు ఆసక్తి పెట్టుకోవద్దు. ఇటువంటి చిల్లర గొడవలు నీకు వద్దు. నువ్వు దేనినైతే పొందాలో దాని మీదే నీ సాధనను గురిపెట్టు. ప్రారబ్దాన్నిబట్టి మీ జీవితంలో సంతోషం వస్తూ ఉంటుంది, దుఃఖం వస్తూ ఉంటుంది. అదీ స్వప్నమే, ఇదీ స్వప్నమే. మీరు ధనవంతులుగా బతికినా అదీ స్వప్నమే, పేదవారిగా బతికినా అదీ స్వప్నమే. ఆ గొడవ వదిలేయండి. మీకు సంతోషంగా ఉన్నా, దుఃఖంగా ఉన్నా, డబ్బు ఉన్నా, ఎన్ని సమస్యలు ఉన్నా ఇవన్నీ ఎవరికి నేనుకే కదా! దేహము నేను అనుకొనేవాడికి ఇవి అన్నీ ఉన్నాయి. దేహము నేను అనే తలంపు పోయినవాడికి లాభం ఏమిటి? నష్టం ఏమిటి? సుఖం ఏమిటి? దుఃఖం ఏమిటి? వాడికి ఏమీ లేదు. వాడు తానుగా ఉంటాడు అంతే! అందుచేత భగవాన్ ఏమన్నారు అంటే "ది సొల్యూషన్ టు ఆల్ యువర్ ప్రోబ్లమ్స్ ఈజ్ టు సీ హు హేజ్ ఇట్".

తలంపు, మాట, చేత నిదానంగా ఉండాలి, ఈ మూడు ఒక్కటిగా ఉండాలి, ట్రైనింగ్ అక్కడ ఉండాలి. జీవితంలో అన్నీ తలంపులే. మీకు దుఃఖం వచ్చింది అనుకోండి, అది నిజం కాదు, అది ఒక తలంపు. మీకు సంతోషం వచ్చింది అనుకోండి, అదీ నిజం కాదు, అది ఒక తలంపు. మీ శరీరాలు చనిపోతున్నాయి అనుకోండి, అదీ నిజంకాదు, అది కూడా తలంపు. జీవితంలో జరిగే ప్రతీ సంఘటనా తలంపే. మీ సంతోషానికి, దుఃఖానికి అన్నింటికీ తలంపులే కారణం. ఆ తలంపులతో మీరు తాదాత్మ్యం పొందకపోతే ఇంక దుఃఖం కూడా ఆగిపోతుంది. నువ్వు సత్వగుణాన్ని ప్రాక్టీసు చెయ్యి. మీ ప్రయత్నం లేకుండా అప్పుడప్పుడు మీకు సత్వగుణం







సనత్కుమారుడిని అడిగాడు. ఏ వస్తువులో అయితే శాంతి ఉందో, సుఖము ఉందో, ఆనందము ఉందో అది నీ హృదయములోనే ఉంది, ఆ సద్వస్తువు నీకు అనుభవంలోనికి వస్తే నీకు దుఃఖం అంతా పోతుంది, అప్పుడు శాంతిగా ఉంటావు అని సనత్కుమారుడు నారదుడికి చెప్పాడు.

ఫర్గివ్ కంటే ఫర్గెట్ కష్టం. ఇది జ్ఞాపకం ఉంచుకోండి. ఒకరిని మీ జీవితానుభవం ఏమిటి అని అడిగితే, ఆవిడ ఏమని చెప్పారంటే నాకు ఎవరైనా అపకారం చేస్తే మళ్ళీ తిరిగి వాళ్ళకి అపకారం చేయకుండా ఉండటం నేర్చుకున్నాను. ఎవరైనా నన్ను విమర్శిస్తే వారు నన్ను విమర్శించారనే విషయం నేను మరిచిపోలేక పోతున్నాను, ఇది నేర్చుకుందామన్నా ఫెయిల్ అవుతున్నాను అని చెప్పారు. అంటే ఫర్గెట్ కష్టం. వివేకానందుడు ఏమన్నాడంటే ఎవ్విర్థింగ్ ఈజ్ ఎండెడ్ ఇఫ్ యు ఫర్గెట్.

కొంతమంది పనిని యోగంగా చేస్తారు. ఫలితం ఎక్కువ వచ్చిందా, తక్కువ వచ్చిందా అని ఆలోచించరు. గాంధీగారు కర్మయోగి. ఆయన దక్షిణాఫ్రికాలో ఉండగా భార్య కస్తూరీబాకి బాగా జబ్బు చేసింది. మీ భార్య పరిస్థితి సీరియస్‌గా ఉంది, మీరు వెంటనే రావటం మంచిదని డాక్టరుగారు గాంధీగారికి లెటరు వ్రాసారు. గాంధీగారు దక్షిణాఫ్రికాలో ముఖ్యమైన పనిలో ఉన్నారు. ఆయన ఏమని ఉత్తరం వ్రాసారంటే నువ్వు చనిపోయేటపుడు నన్ను స్మరించుకోవద్దు. భగవంతుడిని స్మరించుకో. శరీరం చనిపోతోందని కంగారు పడకు. శరీరం చనిపోయినా నువ్వు ఉంటావు. శరీరం పోయినా నువ్వు ఉన్నపుడు నీకు భయం ఎందుకు. భయపడకు అని వ్రాసారు. ఆ ఉండటమే దేవుడు అని బైబిల్‌లో చెప్పాడు. మీరు అందరూ ఇక్కడ కూర్చున్నారు. మనం ఏదైనా పనిచేస్తోంటే సెల్ఫిష్‌గా చేస్తున్నామా, సెల్ఫ్‌లెస్‌గా చేస్తున్నామా అని మీరు ప్రశ్నించుకోండి. అది లోపల మీకు తెలుస్తూ ఉంటుంది. మీ కాంక్షస్‌నెస్ మీకు చెబుతూ ఉంటుంది. అందరూ చేసేది సెల్ఫిష్‌వర్క్. సెల్ఫ్‌లెస్‌వర్క్ చెయ్యటంలేదు. సెల్ఫ్‌లెస్ వర్క్ చేస్తేనే నువ్వు చేసిన కర్మ యోగం అవుతుంది. నిన్ను భగవంతుడిలో ఐక్యం చెయ్యటానికి అది సహాయసహకారములు అందిస్తుంది..

నీకు డిస్‌క్రిమినేషన్ లేకపోయినా, ఆత్మజ్ఞానం నీకు తెలియకపోయినా కర్మని యోగంగా చేస్తే మోక్షానికి ఫిట్ అవుతావు. వివేకము లేనివాళ్ళ బుద్ధి చంచలంగా

ఉంటుంది. దారీ తెన్నూ ఉండదు. ఒక క్రమం ఉండదు. అది కోరికల వెంట, భోగాల వెంట పరిగెడుతూనే ఉంటుంది. నువ్వు కర్మని యోగంగా చేయటం నిజమైతే నీ బుద్ధి యొక్క వాండరింగ్ తగ్గిపోతుంది. కర్మని సెల్ఫ్‌లెస్‌గా చేస్తే కొంతకాలానికి నువ్వు కర్మయోగివి అవుతావు. అపుడు బుద్ధి నిర్మలమౌతుంది. బుద్ధి నిశ్చలమౌతుంది. పరిస్థితులు ఎలా ఉన్నప్పటికీ నీ బుద్ధి నిర్మలంగా ఉంటే నీకు ముముక్షత్వం కలిగి మోక్షాన్ని పొందుతావు.

మీకు దుఃఖకారణం ఉన్నప్పటికీ మీరు కుంగిపోకూడదు, బెంగపెట్టుకుని పతనం అవ్వకూడదు. వివేకానందుడు ఎవరైనా దుఃఖపడుతూ ఉంటే వాళ్ళని ఓదార్చడు, వారిని తిడతాడు. మిస్టర్‌ఫ్రెండ్, మైఫ్రెండ్ వాట్ మేక్స్ యూ వీప్. ఆత్మని దుఃఖపెట్టగల శక్తి ఈ ప్రపంచంలో అసలు ఎక్కడైనా ఉందా? మీ మనస్సు డిస్టర్బ్ అయ్యే పరిస్థితులు వస్తాయి కానీ, మీలో ఉన్న ట్రూత్‌ని డిస్టర్బ్ చేసే సంఘటన అసలు యూనివర్స్‌లో ఉందా? ఏమీలేదే ఎందుకు నువ్వు అలా దుఃఖపడుతున్నావు. ఈ ప్రపంచంలో అసలు దుఃఖకారణం ఏమీలేదు. నువ్వు ఊరికే కల్పించుకుని దుఃఖపడుతున్నావు. మనం వచ్చిన పని మర్చిపోకూడదు. ఈ భూమి మీదకి నువ్వు ట్రూత్‌ని రీలైజ్ చేయటానికి వచ్చావు. ఆ పని మర్చిపోకు.

## (సద్గురు శ్రీ నాన్నగారి అనుగ్రహభాషణములు, 02-12-2012, పాలకొల్లు)

ప్రియమైన ఆత్మబంధువుల్లారా,

మన మందరం ఆత్మలో ఒకటిగానే ఉన్నాము. అందుచేత ఆత్మబంధువులం. ఈ శరీరము, మనస్సు, అహంకారం అన్నీ పైన ఉన్న తొడుగులు మాత్రమే. మనం ఆత్మ స్వరూపులం అయినప్పటికీ ఆత్మ మనకు తెలియటంలేదు. మనం ఏదిగా ఉన్నామో దాని తాలుక అనుభవం మనకు తీసుకొనివచ్చేవాడే గురువు. మాటలతో సంబంధం లేకుండా, రచనలతో సంబంధం లేకుండా కొంతమంది వారి ప్రజన్సువల్లనే మీకు ఆత్మానుభవం తీసుకొనివస్తారు ఎందుచేతనంటే వారు నిరంతరం అదిగా ఉన్నారు. ఉపనిషత్ ఋషులు అందరు కూడా జ్ఞానం గురించి ఎందుకు చెప్పగలిగారు అంటే వారు ఎప్పడూ నో ఐ స్టేట్‌లో ఉండేవారు. మనం ఎప్పడూ నేనుగా బతుకుతున్నాము. మనకు నేను అంటే దేహం ఒక్కటే స్ఫురిస్తుంది. మనం అనుకొనే నేనుగా వారు ఎప్పడూ జీవించలేదు కాబట్టి వారు ఋషులు అయ్యారు, వారు అనుభవం పొంది యితరులకు కూడా అనుభవం యివ్వగలిగారు.



- 4A -



ప్రతీ మనిషికి ఒకో స్వభావం ఉంటుంది. స్వభావాలు వేరువేరుగా ఉంటాయి. ఆ స్వభావం మారితేనేగాని మనకు ఆత్మజ్ఞానం కలుగదు. స్వభావం మార్చుకోవటం చాలా కష్టం. వాక్కుతపస్సు, మానసికతపస్సు, శారీరకతపస్సు ఇవి అన్నీ ఎందుకు అంటే ఆ స్వభావం మార్చుకోవటానికే. ప్రతీ మనిషికీ పుట్టుకతోనే సహజంగా ఒక స్వభావం వస్తుంది. ఆ స్వభావాన్ని వాడు అతిక్రమిస్తేగాని వాడి స్వరూపం వాడికి తెలియదు. ఆ స్వభావాన్ని దాటించటానికే శాస్త్రాలు అయినా, గురువు అయినా ప్రయత్నం చేస్తారు. తేలు కుడుతుంది, అది దాని స్వభావం. పాము కరుస్తుంది అది దాని స్వభావం. అలాగే మనుషులకు కూడా స్వభావం ఉంటుంది. తేలుకు కుట్టటం మానటం ఎంత కష్టమో, పాముకు కరవటం మానటం ఎంత కష్టమో అలాగే మనిషి స్వభావం మార్చుకోవటం కూడా కష్టమే. మీ స్వభావాన్ని మార్చుకోవటానికి ప్రయత్నం చేయండి. అసలు మీరు ప్రయత్నం ప్రారంభించటం లేదు. మీరు ప్రయత్నం చేయటం ప్రారంభిస్తే అందులో ఉన్న కష్టం ఏమిటో, ఎంత లోతులకు వెళ్ళాలో అప్పడు మీకు తెలుస్తుంది అంతేగాని ఏదో కబుర్లవల్ల అది తెలియదు.

తమోగుణం, రజోగుణం, సత్వగుణం ఈ గుణాల గురించి వేదాలలో చెప్పారు. ఈ గుణాలు ఉన్నవారు అందరూ కూడా భోగాలగురించి ఆలోచిస్తారు. ఈ భోగాలు అన్నీ చివరకు రోగాలుగా మారతాయి అని వారికి తెలియటంలేదు. ప్రతీ భోగం కూడా రోగం కింద మారిపోతుంది. ఒకో గుణాన్నిబట్టి ఒకో భోగం అనుభవించాలని ఉంటుంది. భక్తులు కూడా ఏమి చేస్తారు అంటే వారికి ఏ భోగం అయితే ఇష్టమో దానికి సంబంధించిన సాధనలు చేస్తూ ఉంటారు, ఇలా సాధనలుచేస్తూ మాకు ఆత్మజ్ఞానం వచ్చేస్తుంది అనుకొంటారు కాని అలారాదు. మనస్సులో కామరహితుడు అయినవాడికే ఆత్మజ్ఞానం సంపాదించాలనే బుద్ధి పుడుతుంది. మనస్సులో కామరహితుడు అయినవాడికే జిజ్ఞాస కలుగుతుంది కాని ఏదో గుడులు చుట్టూ తిరగటంవలన అది కలుగదు. కామరహితుడు అవ్వటానికి రామకృష్ణ పరమహంస చాలా చెప్పారుకాని భగవాన్ చెప్పింది ఏమిటి అంటే నువ్వు శరీరంతో తాదాత్మ్యం పొందుతున్నావు. శరీరం పురుషుడు అయితే నేను పురుషుడిని అనుకొంటున్నావు, శరీరం స్త్రీ అయితే నేను స్త్రీని అనుకొంటున్నావు. ఈ శరీరంతో తాదాత్మ్యం పోయేవరకు, మనస్సుతో తాదాత్మ్యం పోయేవరకు ఎవ్వడూ మనస్సులో కామరహితుడు అవ్వలేడు. కామరహితుడికి

## సద్గురు శ్రీ నాన్నగారి అనుగ్రహభాషణములు

| | | |
|---|---|---|
| ఫిబ్రవరి | 22 | జిన్నూరు, శ్రీ రమణ క్షేత్రం |
| ఫిబ్రవరి | 28 | పాలమూరు |

With malice to none, Charity even unasked, and help to all creatures in thought, word and deeds, is the pious nature of good men, always.

**- Mahabharatha**

## ముఖ్యమైన పని

నిన్ను నీవు తెలుసుకో అన్నది భగవాన్ శ్రీ రమణమహర్షి బోధరూపంలో మనకు అందించే మొదటి మాట అట్లే చివరి మాట కూడా అదే. వాస్తవంగా తానెవరో తెలియనపుడు తనను తప్ప మరి దేని గురించి తెలుసుకున్నా సాపేక్షిక జ్ఞానమే అవుతుంది. మన దుఃఖానికి, అశాంతికి, సమస్యలకు జననమరణ సంసారచక్రమునకు దేహాత్మబుద్ధే బీజము. దేహాత్మబుద్ధి ఉన్నంతకాలం దుఃఖము మరణభయము పునర్జన్మలు తప్పవు కాబట్టి మనస్సును పరిశుద్ధం చేసుకోవడమే ముఖ్యమైన పనిగ పెట్టుకోవాలి. తన్నుతాను ఉద్ధరించుకోవాలి. విషయచింతన వల్ల బుద్ధి పాడవుతుంది కాబట్టి పరమాత్మచింతనతో బుద్ధిని బాగు చేసుకోవాలి. శాంతికి అమృతస్థితికి బీజము బ్రహ్మాత్మబుద్ధి. ఆత్మజ్ఞాన సముపార్జనకు విచక్షణ వివేకాలను ఆశ్రయించాలి. త్రికరణాల ద్వారా అహంకారం వ్యక్తం కాకూడదు. మన యదార్థతత్వం మీద ఆరోపించబడిన కల్పిత మరియు దోషపూరితమైన ముసుగులను తొలగించుకోవాలి. స్వరూపఆనందం తానుగా అనుభవైకవేద్యం కావాలంటే దేహేంద్రియమనోబుద్ధులకు అతీతమైన సచ్చిదానంద ఆత్మనిష్ఠలో స్థిరపడాలి.

మోక్ష మార్గం సుగమం కావాలంటే తత్త్వదృష్టి కలగాలి. దేహము నశించినా నేను ఉంటాను అనే సత్యం అనుభవైకవేద్యం అయితే ఇక దేహాలు ధరించవలసిన పని ఉండదు. పైపై పొరలనుండి అనగా నేనుకాని దేహేంద్రియమనోబుద్ధులనుండి హృదయంలోకి మేల్కొనుటకు సాగించే అంతర ప్రయాణమే నిజమైన సాధన.

**- చావలి సూర్యనారాయణమూర్తి**, అమలాపురం

## శరీరగతమైన నేనే "నరకం" - ఆ నేను లేని స్థితే "ఆనందం"

యదార్థంగా మనం నరకంలో లేము నేను అనే అహంకారమే నరకం. అది లేకపోతే నరకం లేదు. మనలను దుర్భర స్థితికి తీసుకొనివెళ్ళే రూపాలను ఈ నేను మనచుట్టూ సృష్టిస్తుంది. ఆ విషయం మనకు తెలియకపోతే అందుండి బయట పడలేము. ఈ విషయం అంగీకరించటం తప్పనిసరి. శరీరం నేను కాను, మనస్సు నేను కాను అనుకొంటూ పోతే దాన్ని అర్థం చేసుకోలేము. "నేను ఎవఁడను" అని లోతైన అవగాహన కావాలి. ఉదాహరణకు మనం 'నేను' చేతుల్లో కోపంగా ఉండాలని నిర్ణయమైతే తప్ప వేరే ఎవరూ కోపం తెప్పించలేరు. ఈ నేను మనలను దైన్యానికి గురిచేస్తూ ఉంటే దానికి మనం సహకరిస్తే తప్ప ఎవ్వరూ మనలను దైన్యానికి గురి చెయ్యరు. "ఆత్మ దర్శనంతో దైన్యం మటుమాయమౌతుంది" అంటారు పెద్దలు. ప్రపంచం నుంచి 'నేను' వేరు అనే భావనే నరకం. అహం వదిలితే అంతా ఆనందమే - పోరాటాలు పరితాపాలు మటుమాయమౌతాయి. శ్రీనాన్నగారు "మీ మనస్ సంకల్పాలను ఇక్కడే, ఇప్పడే వదిలేయండి ఎంతశాంతి ఉంటుందో మీకే తెలుస్తుంది" అంటారు. ఈ సత్యాన్ని విశ్వసించి ఆచరిస్తే ఒక్కోటిగా ఉన్న బ్రహ్మం అవుతాము. అహంభావన ఉండదు. కృత్రిమమైన 'నేను' దైవాన్ని ఏదో ఒకటి అడగమని ప్రేరేపిస్తుంది. పని జరగపోతే ఆక్షేపిస్తూ అశాభంగమౌతుంది. అది ప్రతీ కోరికకు ఎదురుచూస్తూ ప్రతిఫలం కోసం బ్రతుకుతుంది. సాధారణ మానవుడు ఎప్పడూ ఎన్నడూ కోరుకోనంత ఎక్కువగా కోరుకుంటాడు. అదే నరక హేతువు. అవసరాలు సమకూర్చుకోవటం తప్పలేదు. గతం గతించింది. భవిష్యత్తు ఇంకా పుట్టలేదు. రెండింటికీ ప్రస్తుతం ఉనికిలేదు. ఉన్నది వర్తమానమే దాన్ని సార్థకం చేసుకోవాలంటే 'నేను' అని పోగుపెట్టుకున్న గత అనుభవాల తలంపుల దొంతరను మన మనస్సులో ఇముడ్చుకొన్న దాన్ని దాని సంచిలో నుంచి తీసేస్తే మనస్సు అనే సంచి ఖాళీ అయి మాయమవుతుంది. లేకపోతే గతాన్ని తలచుకొని మళ్ళీ మళ్ళీ నెమరువేసుకొనే అవకాశం తప్పనిసరిగా ఉంటుంది. దాన్నే మనం జ్ఞాపకశక్తి గతస్మరణ అంటాము. దీని వల్లనే నీచమైన, బాధాకరమైన క్షణాలను మనం తెప్పించుకొంటాము. వర్తమానంలో గురువైభవంలో అందమైన ఆహ్లాదమైన ఆనందమైన క్షణాలలోకి మనం వెళ్ళాలి. మనం మన బుద్ధిలోకి అన్ని కోణాల్లోంచి పవిత్రమైన శుభప్రదమైన, మంగళకరమైన భావాలను శ్రమతో ఎరుకతో, గురుప్రార్థనతో కష్టపడి ప్రోగుచేసుకోవాలి. జాగరూకత లేకపోతే 'నేను' అనే మనస్సు మనలను సంతోషంగా ఉండనియ్యదు. పరిస్థితులు ఏమైనా దుఃఖంలో ముంచటానికి ఏదో ఒకటి నెతుక్కుంటుంది. "మనస్సు అంటే సంతోషరహిత స్థితిని సృష్టించే యంత్రం. ఆ యంత్రానికి జ్ఞాపకాలనే ఇందన సరఫరాల దారులన్నీ మన ఎరుకతో గురు ప్రార్థనతో బంధిస్తే యంత్రం మూలపడి ఉంటుంది. అప్పడు అకారణంగానే ఆనందం మనం శ్వాసించినట్లు సహజమవుతుందని" జ్ఞాని చెబుతారు. మదించిన ఏనుగువంటి మనస్సుకు గురుకృప అంకుశం. దాన్ని ప్రార్థన ద్వారా గురువుపై విశ్వాసభరితంగా, నిదానంగా, అలసట రాకుండా ప్రేమతో కృషిచేస్తే కృతార్థులమౌతాము.

**- సాగిరాజు రామకృష్ణంరాజు, అర్థవరం**